# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 063 బుధవారం 16-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం..

### టిపిసిసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

అఖిల భారత మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం గాంధీ భవన్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం లోని మహిళా కాంగ్రెస్ నాయకు లకు, అంకితభావంతో పనిచే స్తున్న కార్యకర్తలందరికీ హృద యపూర్వక శుభాకాంక్షలు తెలియ చేసారు.

ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ గతంలో మహిళల కోసం రజియా సుల్తానా రుద్రమదేవి, సరోజిని నాయుడు ఇంద్ర గాంధీ. ఎంతోమంది వీర మహిళలు మహిళల అభివృద్ధి కోసం పోరాడారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి మహిళా శక్తిని చాటారని అన్నారు. నేటి మహిళలు నారి శక్తిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తి చాటాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. మహిళా సాధికారత రాష్ట్ర భవిష్యత్తుగా ప్రతి ఒక్క మహిళ జీవితాలలో వెలుగులో నింపుతూ కోటి మంది మహిళ లను కోటీశ్వరులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా పారిశ్రామిక వేత్తలుగా వ్యాపా రంలో రాణించి తమ ప్రతిభతో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తులో భాగస్వాములు కావాలని మహిళా సంఘాల ఆధ్వర్యం లో ఇండియన్ ఆయిల్ భాగ స్వామ్యంతో మహిళా శక్తి పెట్రోల్ బంకులు ఆర్టీసీ డ్రైవర్లుగా ఓనర్లుగా మహిళా క్యాంటీన్లను మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. రేవంతన్న ప్రభుత్వం రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా అభ్యర్థు ల ను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ ముందుం టుందని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు.

## తల్లిదండ్రుల బాద్యత పిల్లలదే..

### పూజిత, డి. ఎల్. ఎస్. ఎ సెక్రటరీ, డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ ఆధ్వర్యంలో వృద్ధుల పోషణ, రక్షణ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కాజీపేట లోని సహృదయ వృద్ధ ఆశ్రమాన్ని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్విస్ అధారిటీ సెక్రటరీ నేరెళ్ళ వెంకట హైమ పూజిత మరియు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి సందర్శించారు వృద్ధులను ఆత్మీయంగా పలకరించారు అనంతరం ,వృద్ధుల చట్టం మరియు ట్రిబ్యునల్ కోర్టు పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా జడ్జి నేరెళ్ళ వెంకట హైమ పూజిత మరియు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జడ్జి నేరెళ్ళ వెంకట హైమ పూజిత మరియు డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ్యత పిల్లల దేనని, వయో వృద్ధులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయో వృద్ధులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా డిస్ట్రిక్ట్ లీగల్ సర్విస్ అధారిటీ లేదా ట్రిబ్యునల్ బెంచ్ ని సంప్ర దించాలని వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని అన్నారు..

వయో వృద్ధులను వేదిస్తే కటిన చర్యలు తీసుకో బడతాయని అన్నారు , బ్రతికి ఉండగా పిల్లలకు పూర్తిగా ఆస్తులన్నీ పంచకూడదని తమ అవసరాలకు ఉంచు కోవాలని తదనంతరం చెందేలా విల్లు రాయాలని అన్నారు తల్లి దండ్రుల బాధ్యత వద్దు అనుకున్న పిల్లలకు ఆస్తిని, అధికారాలను అడిగే హక్కు లేదని అన్నారు, వృద్ధులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అన్నారు, తల్లి దండ్రులను ప్రేమించని వారు, ఇబ్బంది పెట్టే వారు ఎంతటి కోటీశ్వరులైన దరిద్రులతో సమానం అని అన్నారు ఏదిఏమైనా తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదేనని మరువ కూడదని అన్నారు, అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్ర మంలో జడ్జి పూజిత, డాక్టర్ అనితా రెడ్డి, రవి, సంస్థ నిర్వాహకులు యాకూబి, శ్రీకాంత్ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

### మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116రూపాయల ఆర్థిక సహాయం.నిరుపేదల ఆరోగ్యా నికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం. వచ్చే వర్షాకాలం నాటికి జఫర్ గడ్ కు గోదావరి జలాలు తీసుకువస్తా..పేద ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జఫర్ గడ్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలం మరియు ఐనవోలు మండలం వెంకటాపూర్, గర్నేపల్లి గ్రామాలకు సంబం దించిన 42మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 42లక్షల 04వేల 872రూపాయల చెక్కులను అలాగే 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల రూపా యల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, ఉ చిత విద్యుత్, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, సన్నాలకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నట్లు తెలిపారు

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా శ్రీ గణనాధునికి 108 రకాల ప్రసాదాల సమర్పణ..

**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

గణనాథుడు అంటే సకల బాధల నుండి విముక్తి కల్పించేవాడని మరియు విజ్ఞాలను తొలగించి చక్కని విద్యను అందించేవాధని ఉ జ్వలమైన భవిష్యత్తును ప్రసాదించేవాడు గణ నాథునని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి. వనజానరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని రెండో రోజు లో భాగంగా మహాగణపతికి సుమారు 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదాం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని మరియు భక్తుల్లో నూతన ఉ త్సాహాన్ని పెంపొందిస్తుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణనాథునికి ఈ కార్య క్రమాన్ని చేపట్టడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తు న్నామని వారు చెప్పారు. గణనాథునికి ఇష్టమైనటు వంటి ఉండ్రాళ్ళు, మోధ



కాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయాసం ఉ తదితర ప్రసాదాలను తయారు చేసి, అదేవిధంగా పలు పండ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో మన హక్కుల కోసం పటిష్టంగా పోరాడుదాం..

### హనుమకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

అఖిలభారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాం క్షలు అని, హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ అన్నారు. అఖిలభారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బంక సరళ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ నాయకుల అందరికీ, మహిళా కార్యకర్తలు అందరికీ, డివిజన్ మహిళా సోదరిమణులందరికీ అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని ఆమె తెలిపారు. మహిళా కాంగ్రెస్ అంటే కేవలం ఒక రాజకీయ విభాగం కాదు మహిళలకు రాజకీయంగా ఒక వేదిక.. సామాజికంగా ఒక గొంతుక.. ఆర్థికంగా ఒక బలం భవిష్యత్తు తరాలకు ఒక మార్గదర్శకం. మహిళలు రాజకీయాల్లోకి రావాలి నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ఉండాలి.తన కోసం తామే పోరాటం చేయాలి అనే ఆలోచన, కాంగ్రెస్ మహిళలు కోసం ప్రత్యేకమైన సంస్థ గతంగా వేదిక ఏర్పాటు అయింది.మహిళా కాంగ్రెస్ ప్రత్యేకమైన స్వతంత్రమైన మెంటల్ ఆర్గనైజ్ హోదా 1984 సెప్టెంబర్ 15న బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో సందర్భంగా బలపడింది. 83 లో 1983లో మహిళా విభాగం ప్రత్యేక హోదా ఇవ్వాలని తీర్మానం జరిగింది.ఈ ఉద్య మానికి ముఖ్యమైన స్ఫూర్తి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ . ఆమె స్వయంగా మహిళా కాంగ్రెస్ సమావేశాన్ని సమావేశాలకు



హాజరై మహిళలపై రాజకీయాల్లో ముందుకు రావాలని ప్రోత్స హించారు.మహిళలు వెనుక నిలబడే వారు కాదు, నాయక త్వం వహించేవారు,రాజకీయ సాధికారత,మహిళల సమస్య లపై గొంతుక.సామాజిక న్యాయం.నాయకత్వ అభివృద్ధి.మహిళలకు అవకాశం ఇస్తే ఒక మహిళల మాత్రమే, ఎదుగురు ఒక కుటుంబం ఎదుగుతుంది ఒక సమాజం ఎదుగుతుంది ఒక దేశం ఎదుగుతుంది.ఇది కేవలం ఆవిర్భావ దినోత్సవం కాదు, మన హక్కులను గుర్తుంచుకునే రోజు.. మన బాధ్యతలను గుర్తుచేసుకొని రోజు, రేపటి మహిళా నాయక త్వానికి సంకల్పం తీసుకుని రోజు ఇందిరమ్మ స్ఫూర్తితో రాజీవ్ గాంధీ ఆలోచనలతో సోనియా గాంధీ నాయకత్వం లో రాహుల్ గాంధీ సామాజిక న్యాయ లక్షణంతో మహిళల హక్కుల కోసం మన పోరాటా న్ని మరింత బలంగా ముందు కు తీసుకువెళ్దాం అని హనుమకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ అన్నారు

## వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి..

### వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశా కమిటీ చైర్ పర్సన్ డా. కడియం కావ్య

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతా యుతంగా పని చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురా లు, జిల్లా అభివృద్ధి సమన్వ య, పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్ పర్సన్ డా.కడియం కావ్య అధికారులను అదేశించారు.

మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో కేంద్ర ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్ పర్సన్ డా.కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదన పు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, దిశా కమిటీ సభ్యురాలు కేసిరెడ్డి మాధవి, దిశా కమిటీ సభ్యులు బక్క శ్రీను, కొర్ర వెంకటేష్ నాయక్, జనగామ మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ (స్టేషన్) మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ హాజరయ్యా రు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, జిల్లాలో విద్యార్థుల సంక్షేమం, నాణ్య మైన విద్య అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో




మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీసుకుంటున్న ప్రత్యేక చొరవ అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్ పర్సన్ డా.కడియం డా.కడియం కావ్య పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసర మైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి,అర్హులైన లబ్ధిదా రులకు వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన మూడు నెలల్లో పనులు ప్రారంభం కాకపోతే వెంటనే వాటిని రద్దు చేయాలని,వినియోగించిన నిధులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నవీకరించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన పారక్వాట్ గడ్డి మందు వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, పారక్వాట్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## బలహీన వర్గాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్..

**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండల పర్యటనలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సిఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 18 మంది లబ్ధిదారులకు గాను ఎనిమిది లక్షలు 50 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన మీ వెంటే ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మల్లాపూర్



మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, నాయకులు అల్లే చంద్రయ్య, వంజరి రమేష్, మేకల సతీష్, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలి..

## సిపిఎం బైక్ ర్యాలీ ముగింపు సభలో జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సిపిఎం హనుమ కొండ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏకశిలా పార్క్‌లోని టాను నాయక్ విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కాళోజీ సెంటర్, అంబేద్కర్ సెంటర్, చౌరస్తా మీదుగా వేయి స్తంభాల దేవాలయం వరకు కొనసాగింది.

ర్యాలీ ప్రారంభానికి ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు టానునాయక్ విగ్రహానికి సిపిఎం హనుమ కొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిం చారు. ర్యాలీ ముగింపు సందర్భంగా వేయి స్తంభాల దేవాలయం వద్ద జరిగిన సభలో జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ అమరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపు నిచ్చారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని, ఆ పోరాట అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునరంకితం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ చరిత్రలో ఒక కీలక ఘట్టమని అన్నారు. హిందూ, ముస్లిం, లౌకిక, ప్రజాస్వామ్యవాదు లంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉ ందన్నారు. సాయు ధ పోరాట చరిత్రను వక్రీకరించ కుండా వాస్తవాలను భావిత రాలకు అందించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవా దులపై ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం సాగిన మహత్తర పోరాటమని తెలిపారు.

సాయుధ రైతాంగ పోరాట ప్రభావంతోనే దేశంలో భూ సంస్కరణలు,'దున్నేవాడికే భూమి', సామాజిక న్యాయం వంటి అంశాలు ప్రభుత్వ ఎజెండాలోకి వచ్చాయని అన్నారు. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టుల ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ, ప్రభుత్వ రంగ పరిశ్రమల అభివృద్ధి వంటి అనేక కీలక చర్యలు జరిగా యని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. వాస్తవ చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రజాస్వామ్య వాదులందరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. చుక్కయ్య బోట్ల చక్రపాణి, టి. ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, కె. లింగయ్య, వేలు రజిత జిల్లా నాయకులు జి. రాములు, ఓరుగంటి సాంబ య్య, గాదె రమేష్, మంద మల్లేశం, ఎం. శ్రీకాంత్, రాజు, అనిల్, రమేష్‌లు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను కల్పిత నాయకుడు అంటూ.. పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఉమ్మడి వరంగల్ జిల్లా దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యం లో బండి అశోక్, చుంచు రాజేందర్, మాదాసి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షు లు డాక్టర్ పెరుమాండ్ల రామ కృష్ణ హాజరై మాట్లాడారు. హమారా ప్రసాద్ ను వెనక నుంచి బీజేపీ ప్రోత్స హిస్తోందని డాక్టర్ రామకృష్ణ ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కల్పిత నాయ కుడు అంటూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి, పుస్తక విడుదలను అడ్డుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు. బీజేపీకి అంబేద్కర్ పై నిజమైన గౌరవం, చిత్తశుద్ధి ఉంటే హమారా ప్రసాద్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్‌ను అవ మానిస్తే అరెస్ట్ చేసే ప్రత్యేక చట్టం చేయాలి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను భారతదేశంలో ఎవరైనా అవమానించినా, కించపరిచే వ్యాఖ్యలు చేసినా వెంటనే అరెస్ట్ చేసి చట్టపర మైన చర్యలు తీసుకునే విధంగా పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డాక్టర్ రామకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే బిఎన్ఎస్ చట్టంలో కూడా తగిన సవరణలు చేసి, అంబే డ్కర్ గౌరవాన్ని కాపాడేలా కఠినమైన చట్టపరమైన రక్షణ కల్పించా లని కోరారు. అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు, చర్యలను ఖండిస్తూ తీర్మానా లు చేయాలని డాక్టర్ రామకృష్ణ పిలుపునిచ్చారు. అంబేద్కర్‌ను అవమానించే వారిపై చట్ట ప్రకారం వెంటనే చర్యలు తీసుకుని, నేరం రుజువైతే కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వా లను కోరారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ఈ అంశంపై తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు పంపాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, అంబేద్కర్‌ను అవమానించే ఘటనలపై కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే అధికారికంగా గెజిట్ నోటిఫి కేషన్ జారీ చేయాలని డిమాం డ్ చేశారు. అంబేద్కర్‌పై అవ మానకరమైన వ్యాఖ్యలు చేసే వారిపై తక్షణ చర్యలు తీసు కోకపోతే దళిత, బహుజన సమాజం చూస్తూ ఊరుకో బోదని డాక్టర్ రామ కృష్ణ తీవ్రంగా హెచ్చరించారు. సెప్టెంబర్ 18న హమారా ప్రసాద్ పుస్తకాన్ని విడుదల చేయను న్న నేపథ్యంలో పోలీస్ శాఖ, డీజీపీ వెంటనే స్పందించి పుస్తక విడుదలను అడ్డుకో వాలని, హమారా ప్రసాద్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు. రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బహుజన ఎమ్మెల్యేలు కూడా ఈ అంశంపై స్పందించి హమారా ప్రసాద్ అరెస్టుకు డిమాండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన మంత్రి వివేక్..



**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

పట్టణంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం షేర్ ది విజన్ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్స్ , ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా గురుకుల పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం తోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం అభినందనీయమన్నారు. గురుకుల విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో షేర్ ది ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు ప్రిన్సిపాల్ ప్రేమ రాణి పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరెల్లి కిరణ్ గౌడ్

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరేళ్ల కిరణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్ర దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు తనకు ఈ అవకాశం లభించిందని ఆయన తెలిపారు. సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ ను శాలువతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. నాపై నమ్మకంతో నూతన బాధ్యత అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు ఇది ఒక గుర్తింపు ఉంటుందని వారు అన్నారు.



# గ్రామాల్లో చర్మవ్యాధిగ్రస్త వీధికుక్కల భయం.. స్పందించని సంబంధిత శాఖలు..



**(కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల)**

ఇటీవల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో చర్మవ్యాధులతో బాధపడుతున్న వీధికుక్కలు విస్తృతంగా కనిపిస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఒక్క గ్రామమే కాదు పట్టణ ప్రాంతాలలో ఏ గ్రామంలో చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. శరీరమంతా గాయాలు, మచ్చలతో తిరుగుతున్న కుక్కలు పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యాధులు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా సంబంధిత పశు సంవర్ధక, గ్రామశాఖలు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. వీధికుక్కలకు తక్షణ వైద్య చికిత్స అందించడం, నియంత్రణ చర్యలు చేపట్టడం, వ్యాధి వ్యాప్తి నివారణపై అవగాహన కల్పించడం అత్యవసరంగా మారింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మంథని స్వర్ణకారుల గజానణ మండలి ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాదం కార్యక్రమం..

**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఆఫీస్ సమీపంలో గల స్వర్ణకారుల గజానణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం వినాయకుని నవరాత్రి రెండో రోజు భాగంగా ఉదయాన్నే ప్రత్యేక పూజలు. భజన కార్యక్రమంలో మార్మోగిన భక్తిపరావంశం అనంతరం మధ్యాహ్నం ఈరోజు అన్న ప్రసాదం కార్యక్రమాని కనపర్తి వెంకటయ్య కుమారులు ప్రవీణ్ ప్రదీప్ లు ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని చేశారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి సిరికొండ నాగన్న, సంఘం సభ్యులు మహిళలు పురుషులు మరియు సమీప భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రై సిటీలో లోకల్ బస్సులు

## టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీ ప్రసాద్



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వరంగల్--కాజీపేట మధ్య అదనంగా లోకల్ బస్సులను హనుమకొండ సెంట్రల్ బస్టాండ్ మీదుగా నడపనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం నుంచి 1డీ పేరుతో ప్రతిరోజూ 46 ట్రిప్పులు నడపనున్నట్లు వెల్లడించారు. వరంగల్ నుంచి హనుమకొండ చౌరస్తా, హనుమకొండ బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, బాలసముద్రం, అదాలత్ మీదుగా కాజీపేటకు ఈ సర్వీసులు నడుస్తాయని తెలిపారు. అదే విధంగా కాజీపేట నుంచి అదాలత్, బాలసముద్రం, కాళోజీ కళాక్షేత్రం, అశోక జంక్షన్, హనుమకొండ చౌరస్తా మీదుగా వరంగల్‌కు బస్సులు నడుస్తాయని వివరించారు.

దూరప్రాంత ప్రయాణికులకు అనుసంధానం

హనుమకొండ సెంట్రల్ బస్టాండ్ నుంచి దూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండటంతో, వాటిని అనుసంధానించే విధంగా 1డీ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం తెలిపారు. నగర ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి హనుమకొండకు వచ్చే ప్రయాణికులకు ఈ సర్వీసులు ఉపయోగకరంగా ఉ ంటాయన్నారు.

రైల్వే ప్రయాణికుల ఇబ్బందులపై దృష్టి

వరంగల్--కాజీపేట మధ్య రైలులో ప్రయాణించే ప్రయాణికులు హనుమకొండ బస్టాండ్‌కు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించినట్లు భవానీ ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో 1డీ సర్వీసులను హనుమకొండ బస్టాండ్ మీదుగా నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికుల రద్దీని బట్టి భవిష్యత్‌లో మరిన్ని ట్రిప్పులను పెంచేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. గతంలో నడుస్తున్న విధంగానే మరికొన్ని లోకల్ బస్సులను పెట్రోల్ పంపు, పబ్లిక్ గార్డెన్ మీదుగా కూడా నడపనున్నట్లు వెల్లడించారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీ సేవలను మరింతగా ఆదరించాలని ఆర్ఎం భవానీ ప్రసాద్ కోరారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలో గల ఉర్సు ప్రతాప్ నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉ పాధ్యాయులుగా పనిచేస్తున్న గుడిమల్ల వెంకటేశ్వర్లుకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఎంతో హర్షనీయమని 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు ప్రతాప్ నగర్ లో జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత గుడిమల్ల వెంకటేశ్వర్లను మాజీ కార్పొరేటర్లు మరుపల్ల రవి మరుపల్ల భాగ్యలక్ష్మి లు శాలువా కప్పి బొకే ఇచ్చి సన్మానించినారు మరుపల్ల రవి మాట్లాడుతూ ఉ పాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వెంకటేశ్వర్లు తమ మేధస్సుతో ఎంతోమంది విద్యార్థులకు బోధన చేసి వారిని ప్రయోజకులుగా చేయాలని రాబోవు రోజులలో మరిన్ని అవార్డులు తీసుకొని మన



ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆయనను కోరినారు ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి స్థానిక నాయకులు మరుపల్ల గౌతం మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్ కుడికాల సాంబశివరావు గుడిమల్ల రవి అంకం రామనాథం మరుపల్ల శివ గుడిమెల్ల సురేష్ మంద ప్రసాద్ మరుపల్ల సాయి వర్ధన్ సిరిమల్ల సాయికుమార్ లు ఉన్నారు.

# పాల విక్రయ దారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం.. లీటరుకు వంద రూపాయలు అమ్మాలని నిర్ణయం

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి మండలంలో పాల రైతులు అందరూ కలిసి సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో పశువులకు మార్కెట్లో ధరలు పెరగడం దానాల ఖర్చు విపరీతంగా పెరగడం జరిగిందని గతంలో కంటే దానాలకు రెండు రేట్లు ఎక్కువగా పెరిగాయని పాడే రైతులు నష్టాల్లో కూరుకు పోతున్నారని కాబట్టి మందమర్రి పట్టణంలోని ప్రజలకు తెలియజేయాలని పాలు లీటరుకు 100 రూపాయలు అమ్మాలని నిర్ణయం చేయడం జరిగిందని మందమర్రి పట్టణంలోని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి పాల రైతులకు సహకరించాలని మనవి చేశారు.

మండల పాల విక్రయ దారుల సంఘం సమావేశంలో సంఘ




కుమార్ దేవరనేని సంజీవరావు గిర్నాటి జనార్ధన్ సృజన్ మల్లేష్ నరేందర్ శ్రావణ్ స్వామి సుధాకర్ మారుతి రాములు రమేష్ పబ్బు వివిధ గ్రామాలలోని పాడి రైతులు పాల్గొన్నారు.

# అడవుల పెంపకం సామాజిక బాధ్యత : డిప్యూటీ ఎఫ్ఆర్ఓ పద్మ

**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులో టేకు చెట్ల నరికివేత సమాచారం తెలుసుకున్న అటవీ అధికార సిబ్బంది తనిఖీ నిర్వహించారు. తనిఖీ నిర్వహణలో భాగంగా డిప్యూటీ ఎఫ్ఆర్ఓ పద్మ మాట్లాడుతూ అడవుల సంరక్షణ అనేది సామాజిక బాధ్యతగా గుర్తించాలని, టేకు చెట్ల నరికివేతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అందుకు కారణమైన బాధ్యులను సాధ్యమైనంత తొందరలో పట్టుకునే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎఫ్ఎస్ఓ శ్రీనివాస్ ,బేస్ క్యాంప్ సిబ్బంది, మల్లాపూర్ సెక్షన్ ఆఫీసర్ గంగారం, బీట్ ఆఫీసర్ సత్తార్ ,మొగిలిపేట ఇన్చార్జిబిట్ ఆఫీసర్ మధు, తదితరులు పాల్గొన్నారు.



## బూడిద గుమ్మడికాయలను అంత తేలిగ్గా

# తీసిపారేయకండి..

### వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.

**బరువు తగ్గేందుకు..:** బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.

**మానసిక ఆరోగ్యానికి..:** బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

## ‘అయ్యో.. పాపం!’



కార్తికేయ నాలుగో తరగతి చదువు తున్నాడు. ఆదివారం కావటంతో ఆలస్యంగా నిద్ర లేచాడు. గమనించిన తల్లి పెరట్లో మొక్కలకు నీళు పట్టమని పురమాయించింది. కార్తికేయ అయిష్టంగా పెరట్లోకి వెళ్లాడు. అక్కడ నీళ్లు వృథాగా పోతున్నాయి. వెంటనే పంపుకు పైపు తగిలించి మొక్కలకు నీళ్లు పట్టసాగాడు. కార్తికేయ నీళ్లతో సరదాగా ఆడుకుంటూ మొక్కలకు నీళ్లు పెడుతున్నాడు. ఇంతలో తన దృష్టి ఒకచోట పడింది. అక్కడ ఓ బుజ్జి వానపాము భూమిలోంచి బయటకు రావటానికి ప్రయత్నిస్తున్నది. కార్తికేయ ఆసక్తిగా దాన్ని గమనించసాగాడు. చివరకు అది విజయం సాధించింది. భూమి మీదకు రాగానే దానికి అంతా కొత్తగా కనిపించింది. మెల్లగా అటూఇ టూ పాకటం ప్రారంభించింది. అలా పాకుతూ చెట్టు కిందకు చేరింది. అక్కడే వున్న చీమలు, బుజ్జి వానపామును గుర్తించాయి. ఆహారం దొరికిందని ఆనందంతో వానపాము దగ్గరకు వచ్చాయి. దానికి ఏమీ అర్థం కాలేదు. చీమలన్నీ మూకుమ్మడిగా వానపాము మీద దాడిచేశాయి. వానపాము బిత్తరపోయింది. బాధతో శరీరాన్ని కదిలి స్వా తప్పించుకోవాలని చూసింది. కానీ దాని వల్ల కాలేదు. భూమిలోకి వెళ్లాలని చూసింది. కానీ సాధ్యం కాలేదు. చీమలు కుట్టటంతో బాధతో మెలికలు తిరగసాగింది. బుజ్జి వానపాము పరిస్థితి కార్తికేయను కదిలించింది. దానిని రక్షించాలని నిర్ణయించుకున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. తన చేతిలో వున్న నీళ్ల పైపును వానపాము వైపు మళ్లించాడు. అంతే.. నీళ్ల ధాటికి చీమలన్నీ వానపామును వదిలి తలో దిక్కుకు పోయాయి. వానపాము బతుకు జీవుడా అనుకుంటూ భూమి లోపలికి పరుగు తీసింది. దానిని రక్షించానన్న ఆనందంతో కార్తికేయ తన పనిలో నిమగమయ్యాడు.

## పొట్టలో అసౌకర్యంగా ఉండి

# విరేచనాలు అవుతున్నాయా..?

### ఈ చిట్కాలను పాటించండి..!



వర్షాకాలంలో సహజంగానే మనకు జీర్ణ సమస్యలు అధికంగా వస్తుంటాయి. ఇందుకు అనేకే కారణాలు ఉంటాయి. ఎక్కువగా కలుషిత ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం వల్ల మనకు పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి విరేచనాలు ఎడతెరిపి లేకుండా అవుతూనే ఉంటాయి. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన వంట ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ పదార్థాలను ఉపయోగిస్తే పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోవడమే కాదు విరేచనాలు కూడా ఆగిపోతాయి. అలాగే ఇతర జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

అల్లం..: అల్లంలో యాంటీఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే అసౌకర్యం తగ్గిపోతుంది. అలాగే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అల్లాన్ని తీసుకుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. చిన్న అల్లం ముక్కను 2కప్పుల నీటిలో వేసి ఒక కప్పు నీరు అయ్యేవరకు మరిగించాలి. అనంతరం ఆనీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులోకాస్త తేనె కలిపి తాగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నేరుగా అలాగే నమిలి తినవచ్చు. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసంసేవిస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకుల్లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ బయటకు వెళ్లిపోతుంది. వికారం తగ్గుతుంది. కొన్ని పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే జీలకర్ర కూడా ఈ సమస్యలకు అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీలకర్రను తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గిపోతాయి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగుతుండాలి. లేదా ఒక గ్లాస్ మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి వేసి కలిపి తాగుతున్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

బేకింగ్ సోడా, నిమ్మరసం..: బేకింగ్ సోడా సహజసిద్ధమైన అంటాసిడ్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది జీర్ణాశయంలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, గుండెల్లో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే నిమ్మరసం యాసిడ్ స్వభావాన్ని కలిగి ఉన్నప్పటికీ ఇది పొట్టలోకి చేరితే భిన్నంగా పనిచేస్తుంది. అందువల్ల ఈ రెండింటి మిశ్రమం పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని తొలగిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడా, సగం నిమ్మ చెక్క రసాన్ని పిండి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని రోజుకు ఒకసారి సేవించాలి. ఇలా చేస్తుంటే పొట్టలో ఏర్పడే అసౌకర్యం నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అజీర్తి తగ్గిపోతుంది. దీని వల్ల విరేచనాల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలాఏదైనా సరే నెయ్యిలేకుండాతినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడు తున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణలు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు. ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

# ఐటీపీ అంటే ఏమిటి?

మా బాబుకు ఏడు సంవత్సరాలు. హుషారుగానే ఉంటాడు. కాళ్ల మీద మచ్చలు వస్తే హాస్పిటల్‌కి వెళ్లాం. మా బాబుకు ‘ఇమ్యూన్ థ్రాంబోసైటోపీనిక్ పర్‌ప్యూర’ (ఐటీపీ) ఉందని నిర్ధారించారు. తనకు జ్వరం వంటి సమస్యలేవీ లేవు. బాగానే ఆడుకుంటున్నాడు. అన్ని పనులూ చేస్తున్నాడు. ఈ మచ్చలు బ్లీడింగ్ అని డాక్టర్ చెప్పారు. అదే తగ్గిపోతుందని భరోసా ఇచ్చారు. రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య తక్కువగా ఉంటే డెంగ్యూ వంటి ఇన్‌ఫెక్షన్లు వస్తే ప్రమాదం కదా%ౌ% ఏం చేయాలి? డాక్టర్‌కు చూపించారు. పరీక్షలు చేయించారు. వ్యాధి నిర్ధారించారు. మీరు చెప్పే లక్షణాల ప్రకారం.. ఆ సమస్య ఐటీపీ అవ్వడానికే ఆస్కారం ఉంది. మీరు కొన్ని వారాలుగా ఉన్న సమస్య అన్నారు. డెంగ్యూ లాంటి ఇన్‌ఫెక్షన్‌లో కూడా రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. జ్వరంతో నీరసపడతారు. క్రమంగా ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. తర్వాత క్రమంగా పెరుగుతాయి. డెంగ్యూలో వేరే రక్త కణాలు కూడా తగ్గుతాయి. అటువంటి లక్షణాలు ఏవీ ఉన్నట్టు మీరు రాయలేదు. కొన్ని వారాలు ఉంది కాబట్టి కంప్లీట్ బ్లడ్ కౌంట్ చూసి.. అందులో ప్లేట్‌లెట్స్ ఎలా ఉన్నాయి? ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాల సంఖ్య ఎలా ఉందో లెక్కిస్తారు. ఇప్పటికే డాక్టర్‌కు చూపించారు. కాబట్టి ఆ అవసరం లేదు. దాదాపు తొంభై శాతం మంది పిల్లల్లో ఐటీపీ దానంతట అదే తగ్గిపోతుంది. ఒక పది శాతం మందిలో ఎక్కువ రోజులపాటు%ౌ% అంటే దాదాపు ఆరు నెలలు దాటి ఉంటుంది. దీనిని ‘క్రానిక్ ఐటీపీ’ అంటారు. చాలామంది పిల్లలకు వైద్యం అవసరం ఉండదు. ప్లేట్‌లెట్స్ కణాలకు వ్యతిరేకంగా కొన్ని ప్రొటీన్లు మన శరీరంలో తయారవుతాయి. ఆ ప్రొటీన్లు ఏదైనా ఇన్‌ఫెక్షన్ బారినపడినప్పుడు రక్తంలోని ప్లేట్‌లెట్స్‌ని తింటాయి. ఐటీపీ బాధితుల్లో



ఉన్న కొద్దిపాటి ప్లేట్‌లెట్స్ బాగానే పనిచేస్తాయి. ఈ సమస్య ఉన్నప్పుడు తక్కువ పరిమాణంలో రక్తస్రావం (పర్‌ప్యూర) అవుతుంది. అంతేతప్ప ఇంకేమీ కాదు. కొన్నిసార్లు చిగుళ్ల నుంచి రక్తస్రావం కావొచ్చు. విరేచనంలో కూడా రక్తం పడొచ్చు. అరుదుగా కొందరిలో అధిక రక్తస్రావం అవుతుంది. ఇది కొంత ప్రమాదకరం. ముక్కులోంచి కూడా బ్లీడింగ్ వస్తుంది. ఇవన్నీ ఐటీపీ సమస్య హెచ్చరికలు. పిల్లలకు ఈ సమస్య ఉంటే బడిలో టీచర్లకు ముందే చెప్పాలి. అకస్మాత్తుగా రక్తస్రావం అయితే చూసుకుంటారు. నొప్పులు నివారించే మందులు వాడకూడదు. అనారోగ్య సమస్యతో డాక్టర్ దగ్గరకు పోయినప్పుడు ఐటీపీ ఉందని ముందుగా చెప్పాలి. ఐటీపీ సమస్య ఆరు నెలలకు పైగా ఉంటే ఎముక మజ్జ (బోన్ మారో) పరీక్ష చేయించాలి. డాక్టర్ చెప్పిన విధంగా చేస్తూ, వైద్యుల సూచనలు పాటిస్తూ ఉండాలి.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ అధికారులు..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మరియు వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ సంయుక్తంగా కలిసి మహాలక్ష్మమ్మ దేవాలయం దగ్గర గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల కొరకు పరిశీలించారు చైర్మన్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం కొరకు వట్టివాగులో పూడిక తీయాలని వట్టి వాగు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నిమజ్జనం రోజు రెండు క్రేన్లు ఒక జెసిబి ఏర్పాటుచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వట్టివాగు చుట్టూ భారీ కేడ్లు లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపినారు తెలిపినారు పట్టణంలోని ఆరపేటహౌహౌరేగుంట వెంకటరావుపేట్ హౌహౌచెరువు వద్ద నిమజ్జనం కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ఏఈ రాజ్యలక్ష్మి కౌన్సిలర్స్ గుడికందుల అజయ్ పందిరి రమేష్ నాయకులు బంగారు కాళ్ళ కిషోర్‌హౌహౌముజీబ్ కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు

# పెద్దపల్లిలో 18న రాష్ట్రస్థాయి రైతు సదస్సు..



**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ రూరల్**

రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న రాష్ట్రస్థాయి రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, డా. దుర్గం నగేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంథని డివిజన్ కేంద్రంలోని డా అంబేడ్కర్ విగ్రహం వద్ద బహుజన నాయకుడు ఉట్ల శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలు, రైతుల ఆత్మహత్యలు తదితర అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాలు, మేధావులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, బహుజన సంఘాలు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు..

సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుడు, ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరామ్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కాసిమ్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. దేశంలో అన్నదాతల పరిస్థితిపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు సదస్సును వేదికగా చేసుకోనున్నట్లు దుర్గం నగేష్ పేగ నరేష్ లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కొఠారి బాపు జిమ్మిడి శాంతి కుమార్, రామటెంకి విశ్వనాథ ప్రతాప్ పుల్లూరి మల్లేష్, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పొన్నమనేని బాలాజీ రావు నియామకం..

**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలంలోని కొ దురుపాక గ్రామానికి చెందిన పోన్నమనేని బాలాజీ రావు కు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎట్టకేలకు తన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి అప్పగించింది. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా అన్ని విభాగాలకు రాష్ట్ర శాఖ అధ్యక్షులను నియమించగా అందులో, సీనియర్ ప్రజా ప్రతినిధి, తెలంగాణ ఆవిర్భావంలో ఒకరిగా ఉన్నటువంటి బాలాజీ రావుకు తెలంగాణ రక్షణ సేన పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించారు. దీంతో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కు రాష్ట్రస్థాయి గుర్తింపు రానుంది. కాగా బాలాజీ రావు సీనియర్ ప్రజా ప్రతినిధిగా పలు పదవులు చేపట్టి న అనుభవం ఉంది. అంతేకాకుండా ప్రజాబలం కూడా ఉండడంతో బాలాజీ రావు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరి, పార్టీ కార్యకలాపాలతో పాటు కార్యాలయ విధులు నిర్వహించారు. బాలాజీ రావు అంకితభావంతో పనిచేసే, పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో మంచి గుర్తింపు నివ్వాలని కల్వకుంట్ల కవిత బాలాజీ రావుకు ఏకంగా రైతు విభాగం రాష్ట్ర అధ్యక్ష పదవితో సత్కరించారు.



దీంతో రాష్ట్రవ్యాప్తంగా బాలాజీ రావు నియామకం పట్ల హర్షాభిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. బాలాజీ రావు నియామకం పట్ల నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన బాలాజీ రావు మాట్లాడుతూ తనపై నమ్మకముతో రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించినందుకు పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితకు బాలాజీ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# మెప్మా - మహిళ సంఘాలకు స్త్రీనిధి ఋణాలు..




**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ రెడ్డి ఆదేశాల అనుసారం స్త్రీనిధి సంబంధించి అసిస్టెంట్ మేనేజర్ శోభ లావణ్య మాట్లాడుతూ స్త్రీనిధికి సంబంధించిన జనరల్ లోన్స్ రూ. 50.000 నుండి రూ. 1,00,000 వరకు మరియు సౌభాగ్య లోన్సు రూ. 3,00,000, ఐశ్వర్యలోను రూ. 5,00,000 సంబంధించి అనేక రకాల లోన్సు ఉన్నాయి. ప్రతి మహిళ సంఘంలో సభ్యురాలు అయివుండాలి. సభ్యురాలు ఎలాంటి రికవరీ ఉండకూడదు. సంఘం సభ్యురాలు లోను తీసుకున్న, తర్వాత నార్మల్ గా చనిపోతే ఆ సంఘ సభ్యురాలు యొక్క ఋణం మాఫీ అవుతుంది . సంఘ సభ్యురాలు యాక్సిడెంటల్ గా చనిపోతే రూ. 10,00,000 స్త్రీనిధి యాప్ ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుంది. స్త్రీనిధి వడ్డీ రేట్లు 92 పైసలు ప్రతి సభ్యురాలు డిజిటల్ యాప్ ద్వారా తానే-స్వయంగా చెల్లించడం జరుగుతుంది.. దీనికి కావలసిన ప్రతలు 1.సంఘం తీర్మానం 2. ట్రేడింగ్ లైసెన్స్ 3.రెంటల్ అగ్రిమెంట్ 4.కొటేషన్ తీసుకొని రాగలరని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వివిధ వాడలకు సంబంధించిన మహిళలు ఈరోజు కొంతమంది పాల్గొన్నారు

# పోతంగల్‌లో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో ఎమ్మార్వో సందీప్ ప్రెస్ మీట్..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎమ్మార్వో సందీప్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సందీప్,ఎస్సై శ్రీనివాస్ యాదవ్ ,మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఎక్కడైనా గుంతలు పూడ్చుకోవడానికి మట్టి మొరం అవసరం ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే దానికి సంబంధించి పర్మిషన్ ఇస్తాం వినాయకుడి మండపం దగ్గర పేకాట గాని ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు చేయకుండా పద్ధతి పాటించాలని, సౌండ్ పర్మిషన్ నిబంధనలు పాటించాలి వినాయకుడు ఊరేగింపు తేదీ సమయం మొదలు ముగింపు తెలుపాలి .పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జనం సమయంలో



అధికారుల సూచనలు పాటించాలని కోరారు. శాంతి భద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మార్వో సందీప్, ఎంపీడీవో చందర్ , ఏ ఈ రాజేష్ , ఎస్సై శ్రీనివాస్ యాదవ్ , ఇరిగేషన్ ఏ ఈ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్ ,పోతంగల్ మండల ఆయా గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధికి కీలకం : ఎమ్మెల్యే నాయిని

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఇంజనీర్ల సేవలు దేశ అభివృ ద్ధిలో అత్యంత కీలకమని, ప్రజల అవసరాలకు అనుగు ణంగా నాణ్యమైన మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇంజనీర్ల దినోత్సవం సంద ర్భంగా హనుమకొండ జిల్లా ప్రజాప్రతినిధుల కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక ఇంజనీ రింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారతదేశ ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో అందించిన సేవలు, ఇంజనీ రింగ్ రంగానికి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు అందిం చడంలో ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయా లని సూచించారు.హనుమ కొండ జిల్లా ప్రజాప్రతి నిధుల కార్యాలయ పరిధిలోని జడ్పీ కార్యాలయ భవనం శిథిలా వస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కోరారు.జడ్పీ కార్యా లయ నూతన భవన నిర్మా ణానికి అవసరమైన నిధుల మంజూరు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, నిధులు కేటాయిం చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



శిథిలావస్థకు చేరుకున్న భవనం స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనం ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హనుమ కొండ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, చారిత్రక ఆర్ట్స్ కాలేజ్‌తో పాటు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి కూడా అవసరమైన నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.వరంగల్ నగరానికి విద్యా, సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యతను మరింత పెంచే విధంగా ఆర్ట్స్ కాలేజ్, కాకతీయ యూని వర్సిటీలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించ డమే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధిం చిన ప్రతి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూ రు చేయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.

# ఇంజనీర్లను ఘనంగా సన్మానించిన లయన్స్ క్లబ్




**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇంజనీర్ డే పురస్కరించుకొని మంగళవారం మెట్‌పల్లి లయన్ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం వద్ద ప్రభుత్వ ఇంజనీర్లను మరియు సీనియర్ పట్టణ ఇంజనీర్లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేల్మూలా శ్రీనివాసరావు లయన్ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానం చేశారు ప్రగతిలో ఇంజనీర్ల ప్రతిభ సేవలను కొనియాడుతూ మెట్‌పల్లి లయన్స్ క్లబ్ శుభాకాంక్షలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు సెక్రెటరీ బొమ్మల శివ క్యాషియర్ జోగా జగదీశ్వర్ ఇల్లేందుల శ్రీనివాస్ ప్రోహార్ తుకారంహౌహౌమద్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి..

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాలకులు విస్మరించడం అన్యాయమని,పోరాట చరిత్రను భావితరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మందమర్రి బస్‌స్టాండ్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో ఒక మహత్తర అధ్యాయమని రైతులకు భూమి, వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. అలాంటి చారిత్రక పోరాటాన్ని నేటి తరానికి తెలియకుండా చేయడం చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు.

"మందీ చరిత్రను మా చరిత్ర" అంటూ బీజేపీ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని రామడుగు లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీజేపీ పాత్ర ఏమిటో, ఆ




పోరాటంలో పోరాడిన తమ వీరులు ఎవరో తెలంగాణ ప్రజలకు బీజేపీ నాయకులు స్పష్టంగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు రేగుంట చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్ భీమనాదని సుదర్శన్ మందమర్రి మండల కార్యదర్శి వనం సత్యనారాయణ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ తాళ్లపల్లి వీరయ్య రొడ్డ నరేష ఎగేటి రాజేశ్వరరావు ఆంతోని దినేష్ సాధన వేణి ప్రభాకర్ మహిళా నాయకురాలు రేఖ మంజుల ప్రజానాట్యమండలి కళాకారులు రెంటాల శ్యామ్ జూలవేణి మోహన్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా జరపాలి : సబ్బని సంతోష్, సామల అశోక్



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు ఈరోజు మంథని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సప్త సంకల్పాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం తాసిల్దార్ కు సమర్పించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని నమ్మబలికి తెలంగాణ ప్రజానీకాన్ని మోసగించి ప్రతి సంవత్సరం విస్మరించడం జరిగింది దానికి గాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దృష్టికి తెలంగాణ సప్త సంకల్పాలను తీసుకవచ్చినట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి సామల అశోక్ తెలిపారు. సెప్టెంబర్ 17న అధికార తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి సంవత్సరం జరపాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ నిర్మించాలని వారు కోరారు. హైదరాబాద్ తెలంగాణ విమోచన మ్యూజియం అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని,

ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలి అమరవీరుల చరిత్రను స్థానిక వీరుల చరిత్రను జరిగిన పోరాటాలను నమోదు చేసి భవితరాలకు అందించాలన్నారు.

పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విమోచన చరిత్ర అజ్ఞాతవీరుల అధికారిక జాబితా నిజాం నిరంకుశ పాలన రజాకారుల దురాగతాలు జమీందారీ జాకిర్దారి దోపిడి ప్రజా పోరాటం ఆపరేషన్ పోలో చరిత్రను పాఠశాల కళాశాల పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో విమోచన స్మారక స్తూపాలు ఏర్పాటు చేయాలని,

తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ సప్త సంకల్పాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, ప్రధాన కార్యదర్శి సామల అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజుశ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ నారమల్ల కృష్ణ, ఎడ్ల సాగర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com